# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 17 ఫిబ్రవరి 2025


## మామిడి తోటల్లో ... పూత సువాసనలు...!

**రామసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

పడమటి ప్రాంతాల్లోని పుంగనూరుజిల్లా, అన్నమయ్యజిల్లా రామసముద్రం నియోజకవర్గంలోని మామిడి తోటలు సువాసనలు వెదజల్లుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేనివిధంగా మామిడి చెట్లు మామిడి పూతతో కళకళలాడుతున్నాయి. జాతీయ రహదారికి ఇరువైపులా వున్న ఈమామిడి తోటల వద్ద మామిడిపూలు వాసనతో ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. ఈమామిడి తోటలు కనువిందు చేస్తున్నాయి.



### నాలుగు మండలాల్లో మూడు రోజులపాటు

## విద్యుత్ అంతరాయం

### ఈఈ రాజశేఖర్ రెడ్డి

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రైల్వే కోడూరు 220కేవీ సబ్స్టేషన్లో నూతన బ్రేకర్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో రాజంపేట తో పాటు పెనగలూరు, పుల్లంపేట, చిట్వేలి మండలాల్లో మూడు రోజులపాటు విద్యుత్ అంతరాయం ఉండే అవకాశం ఉందని రాజంపేట ట్రాన్స్ కో ఈ ఈ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన బ్రేకర్ ఏర్పాటు చేసే సమయంలో రాజంపేట 220 కె వి సబ్ స్టేషన్కు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అందువల్ల సోమ, మంగళ, బుధ వారాలలో విద్యుత్ అంతరాయం ఉండే అవకాశం ఉందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**బీసీల సహకారం వల్ల కూటమి ప్రభుత్వం ఘనవిజయం... రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యత... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపెద్ద వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని అజయ్ కన్వెన్షన్ హాల్ నందు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు బీసీల పక్షపాతిగా బీసీల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. గత మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు బీసీల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. బీసీల సహాయ సహకారాల వల్ల కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో ఘన విజయం సాధించిందన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని రాయచోటి నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు బీసీ గర్జన ఏర్పాటు చేసి వారి హక్కులు వారి పోరాటాలకు విశేష కృషి చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన వైఎస్ఆర్ ప్రభుత్వం బీసీలకు ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా వారిని వాడుకొని వదిలేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని బీసీలు తమ మీద చూపిన అభిమానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. బీసీల సంక్షేమానికి కృషి చేసే ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం లోని బీసీ నాయకులు, వివిధ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి

### సిమెంటు రోడ్ల నిర్మాణాలు నాణ్యతతో చేపట్టాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, ఫిబ్రవరి 16ప్రభాత వార్త**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి మండలం, ఎగువ కంచరపల్లి, దిగువకంచరపల్లిలో నీటి బోరును ప్రారంభించారు. మరియు ఎగువకంచరపల్లిలో సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. రాయచోటి మండలం, కంచరపల్లిమిట్టలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...రాయచోటి నియోజకవర్గంలో జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను నిర్దేశించిన గడువులోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. రోడ్ల నిర్మాణాలు నాణ్యతగా చేపట్టాలని నాణ్యత లోపం ఉన్నట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాయచోటి పట్టణంలో విద్యుత్

## లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుంది

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

పట్టణంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని తిరుపతి నాయుడు కాలనీలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు పనిచేయాలన్నారు. పట్టణంలో లోవిద్యుత్ సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించి గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో ఎక్కడ కూడా లోవిద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.



# అంగరంగ వైభవంగా శ్రీరంగని కళ్యాణం

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

పులివెందులలో శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి, శ్రీ రంగనాథ స్వాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇక్కడి పూలంగళ్ళ సర్కిల్ లోని శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ వేదికపై ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆద్వర్యంలో శాశ్వత ఉభయదారులు చల్లా వంశీయులు పాల్గొనగా శాస్త్రోయుతంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణల పర్యవేక్షణలో వైభవంగా కళ్యాణ వేడుకలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, అర్చకులు శశిధర్ శర్మ, నాగఫణీంద్ర శర్మ రాజసింహ శర్మల నేతృత్వంలో స్వామివారికి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది పూలంగల్ల సర్కిల్ లో ఉన్న శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపంలో ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఉభయదారులు, ప్రముఖుల పేర్లతో వేదార్చిన కార్యక్రమాలను చేశారు. కార్యక్రమాల్లో ఆలయ మాజీ చైర్మన్ పబ్బుతి నారాయణ శెట్టి, ఒనిడా సుబ్బారెడ్డి, చల్లా నారాయణస్వామి, చల్లా చంద్రశేఖర్ నాయుడు, లక్కీ శెట్టి వివేకానందమూర్తి, తోటంశెట్టి జనార్దన్ బాబు శ్రీ రంగ్ నాథ ట్రస్టు చైర్మన్ అల్లం చిన్న రంగ నాయకులు, సీనియర్ పాత్రికేయులు ఓం ప్రకాష్, ఆలయ కార్యవర్గ సభ్యులు మాధవాచారి, మల్లికార్జున శెష్టి, దశరథ రామిరెడ్డి, శ్రీ సరస్వతి విద్యా మందిరం కార్యదర్శి మేడం దినేష్ కుమార్ గుప్తా, బ్యాటరీ ప్రసాద్ ,ఆకుల ప్రసాద్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నేడు శ్రీ రంగనాథ స్వామి (తేరుతిరునాళ్లు) బ్రహ్మరథోత్సవం

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా 17వ తేది సోమవారం బ్రహ్మరథోత్సవ కార్యక్రమం (తేరు తిరునాళ్లను) అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం పూజా కార్యక్రమాలు అనంతరం 10 గంటలకు రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాల భక్తులు పెద్ద సంఖ్యల హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



### గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ రంగనాథ స్వామి :

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం గజవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని పరవశించారు. రాత్రి శ్రీ రంగనాథ స్వామి గజవాహన రూరుడై నగర పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించారు.

# నియోజవర్గంలో ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్డు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రాజంపేట నియోజవర్గంలోని ప్రతి గ్రామంలోనూ సిమెంట్ రోడ్డు నిర్మించడమే తన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్రాజు అన్నారు. ఆదివారం రాజంపేట మండలంలోని వడ్డేపల్లి ,అగ్రహారం, గుండ్లూరు గ్రామాలలో ఆయన సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. రెండు గ్రామాల్లో జగన్మోహన్ రాజుకు స్థానిక పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఎన్డీఏ,తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందనన్నారు.ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ప్రతి పల్లెను అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేసి నిధులను రాబడతానని,అందరి కృషితో సహకారంతో రాజంపేటన అభివృద్ధి దిశగా నడిపిస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బనసయ్య నాయుడు,శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మాజీ కల్లుగీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య,ఎంపీటీసీ సురేష్, మాజీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, బండారు రెడ్డి శేఖర్ గౌడ్,యువ నాయకులు తేజాల ఆనంద్,జూటూరు చిన్ని కృష్ణ యాదవ్, బొత్తా వెంకట నరసయ్య,కూన శివప్రసాద్,సాయిరాం చంద్ర, ఆకుల రవికుమార్,చాపల హరితేజ,సయ్యద్ ఘని,షేక్ అబ్దుల్లా,షేక్ షాజిద్, సురేష్ రాజు,వినోద్ కుమార్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



వడ్డేపల్లి లో జగన్మోహన్ రాజుకు అపూర్వ స్వాగతం

## క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..

**సిద్ధవటం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా సీజన్-3 క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహ భరితంగా ఆదివారంతో ముగిశాయి. క్రీడాకారులు సోదర భావంతో క్రీడలు ఆడిన వారిని ప్రోత్సహిస్తామని ఏపీ పంచాయతీరాజ్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య అన్నారు. మండలంలోని మాధవరం-1 పంచాయతీ పార్వతీపురం గ్రామ సమీపంలోని క్రీడామైదానంలో ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నేత అతికారి కృష్ణ ఆధ్వర్యంలో సీజన్-3 క్రికెట్ పోటీలు జనవరి 5వ తేదీ నుంచి ఫిబ్రవరి 16తో ముగివాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్లో నియోజకవర్గ స్థాయిలో 42 టీంలు పాల్గొన్నాయి. మొదటి విజేతగా మండంపల్లి జట్టు, రన్నర్గా మహబూబ్నగర్ టీంలు నిలిచాయి. 3వ స్థానం ఎపార్వతీపురం గ్రామానికి చెందిన వారు నిలిచారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ రూ.60116, ద్వితీయ బహుమతి ఏపీ పంచాయతీరాజ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య రూ.40వేలు, తృతీయ బహుమతి టీడీపీ పార్లమెంటు వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఎన్నారై చెలపాటి చంద్ర రూ.20వేలు నగదుతో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పశుసంపదను కబేళాలకు తరలిస్తున్న ముఠా

**మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

పశుసంపదను కబేళాలకు తరలిస్తున్న ముఠా, కేరళ కబేళాలకు తరలింపు, మదనపల్లెలో దళారీ వ్యవస్థ పశువైద్యాధికారి ధృవీకరణ లేకుండానే తరలింపు, లారీల్లో తరలిస్తుంటే అయ్యో మనిపిస్తోందంటూ పలువురు మూగ ప్రేమజీవులు, కబేళాలకు పశుసంపద తరలింపు పేరుతో పట్టణంలోని మార్కెట్యార్డులో దళారులు, వ్యాపారులు కలసికట్టుగా రాకెట్టు నిర్వమిస్తూ లక్షల రుపాయల సొమ్మును కాజేస్తున్నారు. పట్టణంలోని పశుసంపదను కేరళకు తరలించే ముఠా బహిరంగానే చీకటి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నది. కబేళాలకు తరలించే పశువల వ్యాపారంలో లక్షల రుపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం. ఈ ముఠా సూత్రదారికి ప్రతినెల దాదాపు రూ.20లక్షల వరకు ఆదాయం వస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దాళారీకు కూడా ఒక్కో సంతకు లక్షల రుపాయల వరకూ ముట్టచెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంతలో దాదాపు రెండువేల పశువుల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. ఈ క్రయ విక్రయాల ముసుగులో పశువులను వధించడానికి కొనుగోలు చేసే ముఠా ఒకటి బహిరంగంగానే సంచరిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నది. నిబంధనల ప్రకారం ఒక పశువు వ్యావసాయానికి, పాడికి పనికిరాదని పశువైద్యాధికారి ధృవీకరించాల్సిన అవసరం ఉంటుంది. అలాగే ఒక్కో పెద్ద లారీలో ఎనిమిది పశువులకు మాత్రమే తరలించాలనే నిబంధన ఉంది. కాగా ఈ కబేళా ముఠా నిబంధనలకు నీళ్ళు వదలి ఒక్కో లారీలో 20 పశువుల వరకు కుక్కుతున్నారు. ఈ మూగ జీవాలకు సరైన సదుపాయాలు కూడా లారీలలో కల్పించడం లేదనే విమర్శలు ఉన్నాయి. గాలి, వెలుతురు లేకుండా పోలీసుల కన్నుగప్పి ఈ మూగజీవాలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తుండడంపై పలువరు ఆవేదన చెందుతున్నారు. అయ్యో అనిపిస్తోందని తెలిపారు. పశుసంపద తరలింపుపై ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడం ఆశ్యర్యాన్ని కలిగిస్తోంది. కాగా కేరళా ముఠా యదేచ్ఛగా తమ రాష్ట్రాల్లోని కభేళాలకు తరలిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నట్లు వ్యవహరించడంపై విమర్శలు ఉన్నాయి.



పశువులను కబేళాలకు తరలిస్తున్న దృశ్యం పాతచిత్రం

# డబ్ల్యూహెచ్ఓ గుర్తింపు పొందిన ఏకైక మైక్రోస్కోపిస్ట్..

**ప్రభుత్వ ఉద్యోగం వస్తే.. కుటుంబాన్ని చక్కగా పోషించుకోవచ్చు అన్నది ఆమె కల. అలాగని కొలువు వచ్చింది చాల్లే అని ఆగిపోలేదు. వృత్తికి వందశాతం అంకితం అయ్యారు. కాబట్టే గిరిజనులకు 'మలేరియా అమ్మ' కాగలిగారు. తాజాగా అదే కృషితో దక్షిణ భారతదేశం నుంచి డబ్ల్యూహెచ్ఓ గుర్తింపు పొందిన ఏకైక మైక్రోస్కోపిస్ట్‌గా నిలిచారు..**

ఎం.వి.లక్ష్మీసుభద్ర గూర్చి తెలుసుకుందాం..

మా స్వస్థలం శ్రీకాకుళం. నాన్న మంగు వెంకట రంగనాథం ఉద్యోగి, అమ్మ వెంకట ఝాన్సీ పదోతరగతి పూర్తయ్యిందో లేదో పెళ్లైంది. కానీ మావారు జనార్ధనరావు ప్రోత్సాహంతో తిరిగి చదువుకున్నా. ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి (మైక్రోబయాలజీ) పూర్తిచేశా. ఆపై ఓ ప్రైవేటు స్కూల్లో వైస్‌ప్రిన్సిపల్‌గా చేస్తూ ల్యాబ్‌నీ నిర్వహించేదాన్ని. అవి చేస్తూనే ప్రభుత్వ కొలువుకి ప్రయత్నించి, సాధించా. పాడేరులో పోస్టింగ్. అక్కడంతా గిరిజనులే. కొవిడ్‌కి ముందు అక్కడ ప్రధాన సమస్య మలేరియానే. జ్వరం తగ్గట్లేదు అనిపించగానే నా వద్దకు వచ్చేవారు. రాత్రుళ్లూ ఇంటి తలుపు కొట్టేవారు. వాళ్లకోసం ప్రత్యేకంగా ర్యాపిడ్ కిట్లతోపాటు కొన్ని అత్యవసర మందులూ ఇంట్లో ఉంచేదాన్ని. పరిస్థితి విషమించి ఎవరైనా కోమాలోకి వెళితే డాక్టర్లే కబురు పంపేవారు. అర్ధరాత్రి జోరు వర్షంలో టార్చ్‌లైట్ వెలుగులో వెళ్లిపరీక్షలు చేసిన రోజులున్నాయి. అందుకే అక్కడివారంతా నన్ను 'మలేరియా అమ్మ' అని పిలిచేవారు. అలా ఎనిమిదేళ్లు పనిచేశా. ఐటిడిఏ ఉత్తమ ఉద్యోగిగా అవార్డునీ అందుకున్నా. తరవాత వైజాగ్ డిఎంఓ ఆఫీసుకి బదిలీ అయ్యా. అక్కడ జిల్లాస్థాయిలో కొత్తవారికి శిక్షణ, అనుభవం ఉన్నవారికి రీఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహించేదాన్ని. అక్కడా మెరిట్ అవార్డులొచ్చాయి. ఈ సేవలకు గుర్తుగా సెంట్రల్ మలేరియా ల్యాబొరేటరీలో రాష్ట్రస్థాయి శిక్షకురాలిగా, క్రాస్‌చెకర్‌గా డిప్యుటేషన్‌పై తీసుకొచ్చారు. మొత్తంగా 'మైక్రోస్కోపిస్ట్'గా 20 ఏళ్ల ప్రయాణం నాది.

**డబ్ల్యూహెచ్ఓ గుర్తింపెలా? ....** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ).. 'ఎక్స్‌టర్నల్ కాంపిటెన్స్ అసెస్‌మెంట్ ఆన్ మలేరియా మైక్రోస్కోపీ' అనే పరీక్ష నిర్వహిస్తుంది. మలేరియా మైక్రోస్కోపీలో ప్రపంచంలోనే అత్యున్నత పరీక్ష ఇది. దానిలో 90శాతంపైగా మార్కులు సాధించినవారికి లెవెల్-1 సర్టిఫికేషన్ ఇస్తుంది. దక్షిణాదిన దాన్ని సాధించిన తొలి వ్యక్తిని నేను. ఇదేమిటంటే.. మనదేశంలో సెరిబ్రల్ మలేరియా, కాలేయంపై దాడిచేసే వైవాక్స్ అనే రెండు రకాల పరాన్నజీవులు ఉంటాయి. ఇవి సోకితే పరీక్షల్లో తేలికగా గుర్తించొచ్చు. ఇప్పుడు ప్రపంచమే కుగ్రామమైంది. మనదేశంలోలాగే వేరే దేశాల్లో ఇతర పరాన్నజీవులు ఉంటాయి. విదేశీయుల ద్వారా మనదేశానికి వచ్చి, సోకితే కనుక్కోవడం కష్టం. ఒక్కోసారి వ్యక్తుల మరణానికీ దారితీయొచ్చు. అవి కనిపెట్టే నిపుణులను తయారుచేసేలా ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూహెచ్ఓ ఈ పరీక్షను తీసుకొచ్చింది. దేశంలో 20 మంది పాల్గొంటే ముగ్గురం ఎంపికయ్యాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయిదు రకాల మలేరియా పరాన్నజీవులను గుర్తించడమే కాదు. నిర్ణీత రక్తపరిమాణంలో వాటి సంఖ్యనీ కచ్చితంగా చెప్పాలి. నిజానికి మన దగ్గర తక్కువ, మధ్యస్థం, ఎక్కువ అని చెబితే సరిపోతుంది. కానీ ఇక్కడ కచ్చితమైన సంఖ్యనీ చెప్పాలి.సమయపరిమితి అయిదు నిమిషాలే! ఇంత కష్టమైనది కాబట్టే.. ప్రపంచవ్యాప్తంగా లెవెల్-1 వాళ్లు 300 మందికిపైగా మాత్రమే ఉన్నారు. వాళ్లందరినీ అంతర్జాతీయ కోర్ గ్రూప్ (ఐసిజి)లో భాగంగా చేస్తారు. కొత్త పరాన్నజీవి వచ్చినట్లు అనుమానం వస్తే మాలాంటివారిని ఆ పరిశోధనలో భాగం చేస్తారు. ఈ సర్టిఫికేషన్‌తో దేశవ్యాప్తంగా శిక్షణనీ ఇవ్వొచ్చు.





**.ఇది ఊరటే..** మొదట్నుంచీ నాది సవాళ్లను స్వీకరించే తత్వం. పెళ్లయ్యాక చదువు కష్టమన్నారు. కొనసాగించి చూపించా. ప్రభుత్వ కొలువు అసాధ్యమంటే అదీ సాధించా. ఏజెన్సీలో కొలువా అని హేళనచేస్తే గుర్తింపు సాధించా. కానీ రెండేళ్ల క్రితం చేతికొచ్చిన కొడుకు గుండెపోటుతో కళ్లముందే కుప్పకూలిపోయాడు. అది తట్టుకోలేక డిప్రెషన్‌లోకి వెళ్లిపోయా. తిరిగి నన్ను బయటపడేసింది పనే. కానీ మా డిపిహెచ్ అధికారిణి పద్మావతి. మరో ఆఫీసర్ సుబ్రహ్మణ్యేశ్వరి నాపై నమ్మకం ఉంచి, ప్రభుత్వ స్పాన్సర్‌షిప్‌తో నన్నీ పరీక్షకు పంపారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయలేదు. అది సంతోషాన్నిస్తోంది. గ్రౌండ్‌లెవల్ వాళ్లకి ఉత్తమ శిక్షణివ్వాలి. మరికొందరినైనా లెవెల్-1 స్థాయికి తీసుకెళ్లాలి. ప్రపంచంలో రెండే దేశాల్లో మలేరియా లేదు. వాటి సరసన ఎపిని నిలబెట్టాలన్నది నా ముందున్న లక్ష్యాలు.

# గ్రామాల్లో చిరుధాన్య విప్లవం

**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.** జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్చర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్టు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసుకోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘన్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతున్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా నెలకు రూ.పది నుంచి రూ.50 వరకు పొదుపు చేస్తూ ఆర్థికంగా బలపడ్డారు. క్రమంగా వీళ్ల పొదుపు కోట్ల రూపాయలకు చేరుకుంది. అలా అలా ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందుతూ 75 ఊళ్లలో 5200 మంది సభ్యులు ఈ సంఘంలో చేరారు. పొదుపు సొమ్ముతో మొదట వీళ్లు ఒక సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఆ తరవాత వ్యాపారంలో చురుకుగా ఉండేందుకు కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారు., 2018లో సేంద్రియ కూరగాయలు పండించి హైదరాబాద్‌కు మొత్తంలో ఎగుమతి చేసేవారు. సంఘంలోని ఒంటరి మహిళలువడ్రంగం పనిలో శిక్షణ తీసుకున్నారు.గుమ్మాలు, కిటికీలు, డైనింగ్ టేబుళ్లు కంప్యూటర్ టేబుల్ చేసి ఉపాధి పొందుతున్నారు. అలా అంచెలంచెలుగాఎదుగుతున్న ఈ సంఘం ప్రస్తుతం చిరుధాన్యాల ఉత్పత్తులతోనూ దూసుకెళ్లోంది.



# వైవిధ్యమైన ఫ్యాషన్ నగలు








దుస్తులూ,
యాక్సెసరీల్లోనే కాదు..
పసిడి నగల్లోనూ వైవిధ్యమైన ఫ్యాషన్లను
కోరుకుంటోంది ఈ తరం. అందుకే, ఇప్పుడు ఆభరణాలన్నీ
ఆధునిక సొగసుద్దుకుని మరీ వారిని ఆకట్టుకుంటున్నాయి.
అలాంటి వాటిల్లో ఎసెమిట్రికల్ స్టైల్ ఒకటి. నిన్నమొన్నటివరకూ
సాధారణంగా డ్రెస్‌ల్లో కనిపించినఈ డిజైన్ ఇప్పుడు జ్యూయెలరీకి
నిండుదనం తెస్తోంది. పాశ్చాత్యశైలినితలపిస్తూ సంప్రదాయ సౌందర్యాన్ని
మరింత అందంగా ఇనుమడింపజేస్తోంది. ఎసిమెట్రికల్ ప్యాటర్న్ అంటే. నగ
అంతా ఒకే తీరున ఉండకపోవడమే ! రెండు డిజైన్లను ఒకే ఆభరణంలో
కలగలిపో, లేదంటే ఒక వైపున కాస్త పెద్దగా, మరోవైపున చిన్నగా
ఉండేలా తీర్చిదిద్దడమో, ఇవేవీ కావంటే పెండెంట్ మధ్యకి
కాకుండా కాస్త పక్కగా ఏర్పాటు చేయడమో! ఏది ఏమైనా
ఈ తరహా నగలు.. ధరించినవారికి కొత్తదనాన్ని
తెచ్చిపెట్టడమే కాదు చూసేవాళ్లందరినీ
అయస్కాంతంలా ఆకట్టుకుంటున్నాయి.
వాటిని మీరూ ఓ సారి
చూసేద్దురూ!











# పుస్తక పఠనం మంచిదే ..

కొంతమంది పిల్లలు గట్టిగా బయటకు చదివితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడుతుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు. నిపుణులు. అవేంటంటే..

- పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది.
- .విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్చారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు.
- చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టి చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటూన్నారు.



## చెలి చిట్కా

వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి.


# ఇంజినీరే జీవితం కాదు !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : మేము పేద వారము. పిల్లల్ని ప్రైవేటు స్కూళ్ళు, కాలేజీలలో చదివించే స్తోమత లేదు. మాకు ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. అమ్మాయి పదవతరగతి పాస్ అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల మంచి మార్కులు తెచ్చుకోలేకపోయింది. దీనితో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులో సీటురాలేదు. ఎలాగైనా డాక్టరు లేక ఇంజినీరు కావాలని కోరుకుంటున్నది. అయితే ఆఖరికి హెచ్.ఇ.పి గ్రూపులో సీటు వచ్చింది. అతి కష్టం మీద హాస్టల్లో కూడా సీట్లు వచ్చింది. అయితే అమ్మాయి చాలా బాధపడుతున్నది ప్రైవేటు జూనియర్ కళాశాలలో కనీసం ఎంపిసి గ్రూపులో చేరి ఇంజనీరైనా కావాలంటోంది. మాకు ఆశక్తి లేదంటే ఏడుస్తోంది. తన కర్మఖాలి మాలాంటి పేదవారికి పుట్టాను అంటోంది. ఆమె లెక్కలు, సైన్స్‌లో కొంత వెనుకబడింది. సాంఘిక శాస్త్రంలోమంచిమార్కులు వచ్చాయి. ఆమె కోరినట్టు ప్రైవేటు కాలేజీలో చేర్పించలేము. ఆర్ట్స్ గ్రూపు చదివి గుమాస్తా ఉద్యోగం చేయడం కంటే మా వృత్తి చేయడమే మేలాటోంది. తన స్నేహితులు కొందరు మంచి కాలేజీల్లో చేరారు. వారితో పోల్చుకుని బాధపడుతున్నది. కనీసం తన తమ్ముడిని అయినా మంచి పాఠశాల, కాలేజీలో చదివించమంటోంది. ఆమె మాటలు వింటే ఆస్తి మూరడు ఆశ బారెడు అన్న సామెత గుర్తుకు వస్తోంది. నేను నా భర్త పదవ తరగతి వరకు చదువుకున్నాము. అయినా ఆర్ట్స్ గ్రూపులు చదివి చాలా గొప్పవారైన వారిని గూర్చి తెలుసు. ఆ మాట చెప్పితే ఆమె వినడం లేదు. చేతకాక సామెతలు చెప్పడం ఎందుకు అంటూ ఈసరించ కుంటోంది. ఈ దశలో ఆమెలో ప్రేరణ కలిగించే మార్గం చెప్పండి.

\- ఒక సోదరి, చిత్తూరు జిల్లా



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయింది. చాలా మంది విద్యార్థులు, యువకులు ఆలోచనా విధానాలలో లోపం ఉంది. ఆశమూరెడు అర్హత చిత్తేడు అన్నట్లు మాట్లాడుతుంటారు. పోటీ ప్రపంచంలో రాణించేందుకు నిరంతరం కృషి చేయక తప్పదు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే మార్కులు రావు అన్నది నిజం కాదు. నిజానికి ప్రైవేటు పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులకే ఎక్కువ విద్యార్హతలు ఉంటాయి. అతి కొద్ది మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా ఉండవచ్చు నేమో కానీ అందరూ బాగానే చెపుతుంటారు. అయితే విద్యార్థుల్లో శ్రద్ధ, కృషి, తెలివితేటలు నైపుణ్యాల లోపంవల్ల చదువులో వెనకబడుతుంటారు. కొందరు కొన్ని సబ్జెక్టుల్లో రాణించి, కొన్నింటిలో వెనకబడుతుంటారు. అలాంటి వారిని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గుర్తించి సరిదిద్దాలి,. అలాగే విద్యార్థులు కూడా స్వయంప్రేరణతో లోపాలను అధిగమించే ప్రయత్నం చేయాలి. అయితే సహజ సిద్ధంగా ఉన్న తెలివి తేటలు, నైపుణ్యాలకు అనుగుణంగా కోర్సులు ఎంచుకోవడం మంచి పద్ధతి మన సమాజంలో డాక్టరు, ఇంజినీరు వృతుల పట్ల ఎక్కువ మోజు ఉంది. మిగిలిన వృత్తులను గూర్చి ఆలోచించడం మానేశారు. ఉదాహరణకు సుప్రీంకోర్టులో కొందరు సీనియర్ లాయర్లు ఒక గంట వాదించేందుకు 20 లక్షలకుపైగా తీసుకుంటారు మల్టీనేషనల్ కంపెనీలలో కీలక బాధ్యతలు నిర్వహించే వారు డాక్టర్లు, ఇంజనీరు కంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఐఎఎస్ , ఐపిఎస్ చదివిన వారు సమాజం ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఉన్నారు. వీరంతా ఆర్ట్ గ్రూపు చదివిన వారే అన్నది గుర్తుపెట్టుకోవాలి. అతికొద్ది మంది సైన్స్ చదివి ఇతర వృత్తులు చేపట్టేవారు ఉన్నారు. కాబట్టి ఇంజినీరు మాత్రమే గొప్ప కాదన్న అవగాహన కల్పించండి

వ్యథ

# పిచ్చి బఠాణీలు.. మెచ్చు గుణాలు



**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్దేస్తుంది. బఠాణీలను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళదుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించవచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. వీటిల్లో ఉండే కెరొటినాయిడ్స్, జిక్సాండొథిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది. పీచు, పొటాషియం, ప్రొటీన్లు ఉన్నాయి. మాంసాహారం తినని వాళ్లకి మంచి పోషకాహారం. ఇంత మేలు చేసే బఠాణీలను విస్మరిస్తే ఎలా! తరచూ ఏదో రూపంలో తీసుకుందాం. ఆరోగ్యంగా ఉందాం కానీ అవసరమైన దాని కంటే ఎక్కువగా తింటే మాత్రం అనర్థమేనండోయ్.

# రైతుకార్మిక వృత్తి కళాకారుల సభ

రామసముద్రం పిబ్రవరి 16 ప్రభాతవార్త

రామసముద్రం మండలం లో రైతు కార్మిక వృత్తి కళాకారుల సభ అంబేద్కర్ సర్కిల్ లో ఆదివారం మండల సిపిఐ అధ్యక్షులు నాగప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భూహక్కులు కోసం పోరాడతాం అని సిపిఐ నాయకులు తెలిపారు.మండల సిపిఐ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రభుత్వం మారిన గ్రామీణ ప్రాంతల్లో కూలీలు కార్మికులు వృత్తి కళాకారులకు ఒరిగింది ఏమిలేదన్నారు. గ్రామీణ పేదలు జీవితాలు దీనస్థితిలో ఉన్నారని ప్రభుత్వాలు ప్రకటించే పథకాలు నిజమైన అర్హులుకు అందలేదన్నారు. రైతులు పండించే పంట లకు గిట్టుబాటు ధరలేదు పండించే పంటలకు వచ్చే ఆధాయం అప్పులకు చాలడం లేదు పాలకులకు ఎన్నికలప్పుడు మాత్రమే పేదలు గుర్తుకు వస్తారని దున్నేవాడికి భూమిలేదని ఉండటానికి ఇల్లు లేదని ఇండ్ల స్థలాల కోసం భూములకోసం పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. పేదలను అడ్డుపెట్టుకుని కుల సంఘాలు పుట్టుకొచ్చి పాలకులు పబ్బాలు గడుపు కుంటున్నారన్నారు.పేదలు కోసం, రైతులు కోసం ఎందకైనా మా సిపిఐ నాయకులు పోరాడతామన్నారు. జనం కోసం రైతులకోసం మేము ఎల్లప్పుడు మీకు తోడుగా ఉంటామన్నారు. మండలంలో సిపిఐ జెండా ఎగుర వేస్తామని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎన్నికల్లో పోటిచేస్తామని మండలం సిపిఐ నాయకులు నాగరాజ అన్నారు. ఈకార్యక్రమంలో మండల సిపిఐ అధ్యక్షులు నాగరాజు, పాటూరివెంకటరత్నం, శ్రీ రామాశెట్టి, కొత్త పల్లె సుబ్రహ్మణ్యం, ఉమాపతి నాయుడు, వెంకటరమణ రెడ్డి, యండ పల్లి వెంకటరమణ, నారాయణ, శంకర్ రాష్ట్ర జిల్లా, తాలుక, మండల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్ళు అరెస్ట్..

సుండుపల్లి, పిబ్రవరి16, ప్రభాతవార్త:

సుండుపల్లె మండల పరిధిలోని కృష్ణానగర్ నందు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 5300/నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు పేర్కొన్నారు.

# అరుణ కుమారికి డాక్టరేట్ ప్రధానం

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సోషలిజం విభాగం పరిశోధనా విద్యార్థిని ఐ.అరుణ కుమారికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దాలు నాయక్ పేర్కొన్నారు. వర్సిటీలోని సోషలిజం విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో హెల్త్ కేర్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఏ కేస్ స్టడీ ఆఫ్ ఆరోగ్యశ్రీ ప్రోగ్రాం ఇన్ వైయస్సార్ డిస్టిక్ అను అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు తెలిపారు. ఎస్వీ యు యూనివర్సిటీ పీహెచ్ డి డిగ్రీని ఐ. అరుణకుమారికి ప్రధానం చేసింది.

## ఉచిత కంటివైద్య శిబిరంకు విశేష స్పందన



శిబిరంలో పాల్గొన్న శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీ ఆలయంలో ఆదివారం తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రమానేత్రాలయ ఆసుపత్రి డాక్టర్లు పాల్గొని చికిత్సలు నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు పాల్గొన్నారు. కంటివైద్య నిపుణులు పలువురి రోగులకు కంటి చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి రమా నేత్రాలయానికి పంపారు. ఈ శిబిరంలో బండి పవన్, దీపు, మోడెం శివకుమార్, మహబూబ్‌ఖాన్, తొగటవీరక్షత్రియ నాయకులు పాల్గొన్నారు.

## హౌటు అచ్యూమ్‌పై అవగాహన సదస్సు

**మదనపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో తిరుపతికి చెందిన ప్రముఖ ట్రైనర్ అండ్ లీగల్ కౌన్సిలర్ జి.వెంకటేశ్వర్లు విద్యార్థులకు హౌటు అచ్యూవ్, హ్యాపీనెస్, హెల్తీనెస్, పేస్‌పుల్‌నెస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుత అవసరాలకు తగినట్టుగా విద్యార్థులు ఎంతో ధైర్యంగా ఉండాలని సూచించారు. డైరెక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిండెంట్ నాగమల్లారెడ్డి, డీన్ డాక్టర్ వివిఎస్ భాస్కర్, విభాగాల హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

## సమాన రేటుకే ముగ్గురాయి అందించండి



**రైల్వేకోడూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
మంగంపేట ప్రాంతంలోని మిల్లు యజమానులకు ఒకే రేటుకు ముగ్గురాయిని కోడూరు ప్రాంతం వారికి ఇవ్వాలని రైల్వేకోడూరు మిల్లు యజమానుల సంఘం అధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక పట్టణంలోని ఒక ప్రైవేటు కళ్యాణ మండపం నందు ముగ్గురాళ్ల మిల్లు యజమానుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగంపేట ప్రాంతంలో ఉన్న 84 మిల్లుల ద్వారా దాదాపు 4,వేల మంది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని ఇక్కడ మిల్లు యజమానులకు రాయి ఇవ్వకుంటే ఆ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతం నుండే కాకుండా విజయవాడ ప్రాంతం నందు టెండర్ వేసిన వారికి ఇస్తే మంగంపేట ప్రాంతము నందు ఉన్న మిల్లులు పూర్తిస్థాయిలో దెబ్బతిని పోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం విజయవాడకు రైల్వేకోడూరు మిల్లుల ముగ్గు రాయి రేటు 510 మాత్రమే తేడా ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపిన మంగంపేట ప్రాంతము నందు ఉన్న మిల్లుల యజమానుల పరిస్థితిని అర్థం చేసుకొని రేటు విషయాన్ని పునః పరిశీలించాలని వారు ఈ సమావేశం నందు చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌలూరి మోహన్ రెడ్డి, కౌలూరి నారాయణరెడ్డి, గల్లా శ్రీనివాసులు, పోతల లక్ష్మీనారాయణ, తోట రామ్ సాయి, కల్లా చలపతి, దార్ల రామనాథం ,గజ్జల శ్రీనివాసరెడ్డి ,రమణ, రవి, రాజయ్య నాయుడు, రామచంద్రారెడ్డి, మిల్లు యజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతి



**రైల్వేకోడూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
పట్టణంలోని ప్రధాన రహదారి వద్దనున్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని ఘనంగా ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రైల్వేకోడూరు వైసిపి నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కృష్ణదేవరాయల మార్గాన్ని ఎంచుకోవాలని మంచి పనులను యువకులు వారి అడుగుజాడల్లో ప్రయాణించాలని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తామని రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రమేష్ ఎంపీటీసీ మహేష్ బండారు మల్లికార్జున, మందల నాగేంద్ర ఫరూఖ్, నందా బాలకృష్ణారెడ్డి శంకర్ రెడ్డి సుబ్బరాయుడు గల్ల శీను తదితరులు పాల్గొన్నారు.


## గడ్డివాములు దగ్ధం



**వేంపల్లి ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
గడ్డివాములు, రెండు బైకులు దగ్ధం కావడం బాధాకరమని టిడిపి వేంపల్లి మండల కన్వీనర్ సింగారెడ్డి రామమునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర తో కలిసి దగ్ధమైన గడ్డివాములను, బైకులను ఆయన పరిశీలించారు. బాధితుడు దూద్ పీర్ తో మాట్లాడి ఘటన ఎలా జరిగిందన్న విషయాలను ఆయన తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని ఆయన పేర్కొన్నారు. ఫైర్ అధికారులు సమయానికి వచ్చి మంటలు ఆర్పిన ఫలితం లేకుండా పోయిందన్నారు.

## గాలికి వదిలేసిన సూపర్ సిక్స్ పతకాలు

**వేంపల్లి ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేసిందని వేంపల్లి ఎంపీటీసీ సభ్యుడు రహంతుల్లా ఖాన్ అన్నారు. వేంపల్లి లో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ముందు వాలంటీర్ల గౌరవ వేతనం రూ.5వేల నుంచి రూ.10 వేలు చేస్తామని ప్రస్తుత ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాన్ ఉచిత పలుకులు పలికారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళ పై యాసిడ్ దాడి జరిగితే, యాత్రలో ఉన్నా అని, ఆంధ్రప్రదేశ్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాలేదన్నారు. విజయవాడలో మ్యూజికల్ కన్సర్ట్‌కు యాత్ర మానుకోని మరీ ఉప ముఖ్య మంత్రి వచ్చాడన్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ పరిస్థితే అయోమయం అన్నారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి ఉన్నపుడు కరోనా లాంటి సంక్షోభంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. కర్నూల్ కి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి అని చెప్పిన పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇక నైనా కూటమి ప్రభుత్వ ప్రజా దృష్ట్యా పాలన చెయ్యాలి, లేక పోతే వైసిపి ఉద్యమ బాట చెయ్యడం తథ్యం, అన్నారు.



## శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
పులివెందులలో ఆదివారం విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం పూలంగళ్ల సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పాలభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు విజయ నగర సామ్రాజ్య చక్రవర్తిగా ఉంటూ ఎన్నో ఆలయాలను నిర్మించి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. దేశబాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు పోతూ సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ జగన్, ఉపకార్యదర్శి దరిమిశెట్టి బాబు, పూల రమేష్ బాబు, సాగర్ బాబు, వెంకటనారాయణ, వీరయ్య, చలపతి, వెంకటేష్, నక్కా బాలయ్య, నాగేంద్ర, అల్లం చిన్న రంగనాయకులు, కృష్ణయ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్మేవ అన్నమయ్య డైరీ ఆవిష్కరణ



**రాయచోటి జనవరి 16 ప్రభాత వార్త**
స్థానిక మాజీ మునిసిపల్ చైర్మన్ సలావుద్దీన్ ఖాన్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఆల్మేవ కార్యకర్తల సమక్షంలో ఆల్ మేవా డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ సలావుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ, ముస్లింలంతా ఐక్యంగా ఉండాలని, రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఆల్మేవ జిల్లా అధ్యక్షుడు పఠాన్ జుబేర్ అలీ ఖాన్ మాట్లాడుతూ, మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొనే ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆల్మేవ మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం అంకిత భావంతో పని చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అసదుల్లా మాట్లాడుతూ మైనారిటీలు చదువులో ముందుండి, అన్ని రంగాల్లో పురోగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు, మత పెద్దలు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు హాజరయ్యారు.

## 19 నుంచి రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**
మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ నుంచి అందించనున్న రాయితీ రుణాలకు దరఖాస్తు చేసిన బీసీ, ఈ బీసీలకు ఈనెల 19వ తేదీ నుంచి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీన పోరుమామిళ్ల, రంగసముద్రం, అక్కల్ రెడ్డి పల్లె, సంచర్ల, కొరపాటి పల్లె, ముసల్‌రెడ్డిపల్లె, దమ్మనపల్లె, పులివీడు, టీ చల్లగిరిగేల, రాజసాహెబ్ పేట, సిద్దవరం పంచాయతీ పరిధి దరఖాస్తుదారులకు, 20వ తేదీన టేకురుపేట చిన్న యరసాల, కవలకుంట్ల, తిమ్మారెడ్డి పల్లె, ఎస్వి రామాపురం, గానుగపెంట పంచాయతీ పరిధి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఫామ్ తో పాటు ప్రభుత్వం నిర్దేశించిన ఇతర సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.



## మాజీ సైనికునికి నివాళు



**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**
అనారోగ్యంతో మరణించిన మాజీ సైనికుడు అబ్దుల్ రజాక్ పార్తివదేహానికి ప్రొద్దుటురు డివిజను మాజీ సైనికులు నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి ,వారికి చట్టపరంగా రావలసిన ఆర్తిక పరమైన హక్కులను ఇప్పిస్తామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నెట్ల బాల వీరారెడ్డి, జనరల్ సెక్రెటరీ సాంబశివారెడ్డి, సభ్యులు హుస్సేన్ వల్లి, ఓబులేసు,నాగేశ్వరుడు,రవిశంకర్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
పీలేరులో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక నెహ్రూ బజార్ లోని జడ్పీ మెయిన్ హైస్కూల్లో తిరుపతి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 224 మంది హాజరయ్యారు. ఇందులో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు 153 మంది, గర్భకోశ వ్యాధుల పరీక్షల నిమిత్తం 22 మంది మహిళలు, ఇతర జనరల్ మెడిసిన్, రక్తహీనత తెలుపు పరీక్షల కోసం 49 మంది హాజరయ్యారన్నారు. వీరిలో కంటి సర్జరీ కోసం 23 మందిని ఎంపిక చేసి తిరుపతి అరవింద హాస్పిటల్ కు తీసుకెళ్లారు. మిగిలినవారికి ఉచిత పరీక్షలు, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోము రవికుమార్, తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి వైద్యులు, క్యాంప్ మేనేజర్ గౌరీ శంకర్, పీలేరు పట్టణ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆయేషా ఖాతూన్, తిరుపతి రుయా హాస్పిటల్ విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ భారతి, రూయా హాస్పిటల్ చీఫ్ నర్స్ లీలావతి, పీలేరు పట్టణ ప్రముఖ న్యాయవాది మహమ్మద్ అలీ, జడ్పీ మెయిన్ హైస్కూల్ హెడ్మాస్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎన్.సి.సి ఆఫీసర్ జైపాల్ రెడ్డి, ఇతర రొటేరియన్లు హాజరయ్యారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

## చెంబకూరులో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**రామసముద్రం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని చెంబకూరు జడ్పీ హైస్కూల్ 2004,05 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రాబోయే రోజుల్లో ఒకరికొకరం అండగా ఉండాలని తీర్మానం చేసుకున్నారు. అనంతరం పిల్లా పాపలతో కలిసి పాఠశాల ఆవరణలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాటు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు దూశాలవాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు 2004 2005 బ్యాచ్ తో షీల్డ్ ఉపాధ్యాయులకు బహుమతిగా అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ,మా విద్యార్థులతో కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అంతేకాకుండా ఈరోజు జీవితంలో మర్చిపోలేని రోజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం. శంకరప్ప, ఉపాధ్యాయులు జయచంద్ర రెడ్డి, అనంత వేణుగోపాల చారి, చంద్రశేఖర్ నాయుడు, బాలసుబ్రమణ్యం, చిన్నప్ప హరినాథ్, మాధవి, హంస వేణి, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి



**రామసముద్రం ఫిబ్రవరి 16ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో శ్రీకృష్ణ దేవరాయులు జయంతి వేడుకలను మండల శ్రీ కృష్ణ దేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నందుఆదివారం శ్రీకృష్ణ దేవరాయల వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. బేకరీ జనార్ధన, మండల బలిజ సంఘం అధ్యక్షులు గందోడి ఆంజప్ప మాట్లాడుతూ అప్పటి కాలంలోనే ప్రజలకు పంట కాలువలు, చెరువులు తవ్వించిన శ్రీకృష్ణదేవరాయులు వారన్నారు. మైసూర్ సమస్థానం నుండి తిరుపతికి వెళ్లే క్రమంలో రామసముద్రంలో సేదతీర్చుకుందామని బటులకు తెలపగా వారు శ్రీకృష్ణ దేవరాయులు నిద్రలో వెళ్లగా కలలో స్వామివారు కనపడగ మీరు ఇక్కడ ఒక ఆలయాన్ని కట్టండని తెలపగల వెంటనే బటులకు గ్రామపెద్దలు తెలియజేయగానే వెంటనే గ్రామంలో శ్రీలక్ష్మిజనార్ధన స్వామి ఆలయం కట్టడం జరిగిందని పురాణాలు చెపుతున్నాయి. ఈ కార్యక్రమంలో బేకరీ జనార్ధన బలిజ సంఘం అధ్యక్షులు గందోడి ఆంజప్ప, ఉపాధ్యక్షులు పాలాభత్తుల మంజునాథ్, బండ్ల జనార్ధన, కిషోర్ మొబైల్ కృష్ణ మూర్తి, ఫోటో స్టూడియో శ్రీనివాస్, పార్ల పల్లె సూరీ, ఆంజప్ప, కోలా చిన్న, శంకరప్ప ప్రకాష్ బలిజ కుటుంబ సభ్యులు సంఘం వారు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మంచిగా పని చేయాలి



**మైదుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలుకు అధికారులు సరిగ్గా పని చేయడం లేదు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి అధికారులంటే మాకు చాలా గౌరవం మర్యాద కూడా ఉంది అయితే చాలామంది మంచిగా పని చేస్తున్నారు వారిలో కొంతమంది మాత్రం రైతులకు పని చేయకుండా అవినీతికి పాల్పడుతున్నట్లు నా దృష్టికి వచ్చాయి. ఇలాంటివి పునరావృతం కాకుండా అభివృద్ధి జరగాలి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, ధనపాల జగన్,బి ఎన్ శ్రీనివాసులు,ఆకుల క్రిష్ణయ్య,బిపి సుధాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జీవి సత్రం భీమయ్య, మండల నాయకులు తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పేరును వైఎస్ఆర్ జిల్లాగా మార్చాలి

**వేంపల్లి ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**
వైయస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణము చేయాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ క్రీస్తు శకం 1808 లో కడప జిల్లా ఏర్పడిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన జ్ఞాపకార్థం కడప జిల్లా పేరు మార్చి వైఎస్సార్ జిల్లా అని పేరు పెట్టారన్నారు. అప్పుడే వైఎస్సార్ కడప జిల్లా అని పేరు పెట్టివుంటే సరిపోయేదని, కానీ దురదృష్ట వశాత్తు కడప అనే పేరును పూర్తిగా తొలగించారని, ఈ చర్య వేంకటేశ్వర స్వామికి అపచారం చేయడమే అవుతుందన్నారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారిస్తే అటు వేంకటేశ్వర స్వామికి గుర్తుగా, ఇటు రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థంగా వుంటుందన్నారు. కాబట్టి వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**కడప, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంధన పొదుపుపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయిల్ కంపెనీ ఇండస్ట్రీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ద్వారా క్లీన్ ఎన్విరాన్‌మెంటల్ పర్యావరణ పరిరక్షణ అనే నినాదం కోసం ఆదివారం కడప నగరంలోని మహవీర్ సర్కిల్ వద్ద హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) భారత్ పెట్రోలింగ్ కార్పొరేషన్ ఆయిల్ ఇండస్ట్రీ సంస్థలకు చెందిన ప్రతినిధులు సంబంధిత ఉద్యోగులు వాక్‌థాన్ ర్యాలీ నిర్వహించారు. భారతదేశం ముడిసరుకు దిగుమతులపై ఆధారపడడం తగ్గించడంలో మనందరం భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం ఇంధన ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని హిందూస్థాన్ పెట్రోలియం కడప రీజనల్ మేనేజర్ బొడ్డేపల్లె మన్మధరావు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఆయిల్ కంపెనీలు ఇచ్చిన పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడంతో పాటు విదేశీ ముడిసరుకును దిగుమతి చేసుకోవడంలో పెరుగుతున్న వ్యయాన్ని అరికట్టడానికి కృషి చేయాలన్నారు. అలాగే శిలాజ ఇంధనాలను కాంచడం ద్వారా వెలువడే గ్రీన్ హౌస్ వాయువుల ప్రతికూల ప్రభావాన్ని పర్యావరణాన్ని రక్షించడం అంతిమ లక్ష్యంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించడంతో పాటు మహవీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ మీదుగా ఈ ర్యాలీ రిమ్స్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ రీజనల్ మేనేజర్ మన్మధరావు, తచీఫ్ డిపో మేనేజర్ హెచ్‌పీసీఎల్ సతీష్‌కుమార్, వీడీపీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ తోటగిరి ఓబయ్య, రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్ గంగన్న, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు అర్జీలపై తహశీల్దారు



భూమిని పరిశీలిస్తున్న తహశీల్దారు, వీఆర్వో

**పీలేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్తః**
గత నెలలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులలో ప్రజా సమస్యలపై ప్రజలు ఇచ్చుకున్న అర్జీలపై మండల తహశీల్దారు భీమేశ్వరరావు దష్టి సారించారు. సెలవు దినం ఆదివారం కూడా దొడ్డిపల్లె పంచాయతీకి చెందిన సర్వేనెంబరు 21, 11బై2 సర్వే నెంబరు మీద రైతు ఆనందస్వామి ఫిర్యాదు చేయడంతో స్పందించిన తహశీల్దారు వీఆర్వో యల్లప్ప, సర్వేయర్ ఉమాపతితో కలిసి భూమి సర్వేచేసి రికార్డులను పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు కషిచేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు ఆనంద తెలిపారు. మండల పరిధిలో ఇప్పటికే కొన్ని వందల సంఖ్యలో గ్రామ రెవెన్యూ సదస్సులో అర్జీలు ఎక్కువగా వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు ఆయా గ్రామ రెవెన్యూ అధికారులకు ఇప్పటికే కేటాయించడం జరిగిందని దశల వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎటువంటి సమస్యనైనా పరిష్కరించి రైతులుకు అర్జీల దారులకు న్యాయం చేకూర్చేందుకు కషిచేస్తానని తహశీల్దారు తెలిపారు.

## అధైర్య పడకండి, అండగా ఉండి ఆదుకుంటాము



సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి తనూజా రెడ్డి

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన మహిళలు,కార్యకర్తలకు అందరికి మూడు సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనుజా రెడ్డి అన్నారు. ఆదివారం తిరుపతి రోడ్డు మార్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన మహిళలు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని వారికి ప్రత్యేక తగిన గుర్తింపు ఉంటుందని పార్టీ కోసం మీరు చేసిన సేవలు సహాయ సహకారాలు మరువలేనివని అందరికి అండగా ఉండి ఆదుకుంటామన్నారు. కొంతమంది మహిళా కార్యకర్తలు కొన్ని సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపించాలని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పి.ఎ సత్యకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పురం రెడ్డమ్మ, సాధన, రమాదేవి, లక్ష్మీకాంతమ్మ, చంద్రలేఖ, చందన, మీనా, షమ, మూడే వాణి, వనిత, అనురాధ, ప్యారిజాన్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డి

### ముగ్గురు గాయాలు ఒకరి పరిస్థితి విషమం

**మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**
రెండు ద్విచక్ర వాహనాల ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయపడిన సంఘటన ఆదివారం మదనపల్లిలో చోటుచేసుకుంది. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి ఆసుపత్రికి రిఫర్ చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వాయల్పాడు మండలం చింతపర్తి చెందిన వెంకటరమణ కుమారుడు శివ ప్రసాద్ ( 20), భాస్కర కుమారుడు చందు (19) లు ద్విచక్ర వాహనంలో మదనపల్లె కు బయలుదేరారు. అదే ఊరికి చెందిన వెంకటరమణ భార్య భవాని (36) ద్విచక్రవాహంలో మదనపల్లికి వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు సిటియం పంచాయతీ పూలవాండ్లపల్లి క్రాస్ వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడగా వీరిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో శివప్రసాద్ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ భాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారన్నారు. నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల ముందే కాకుండా పట్టణంలోని అన్ని వార్డుల నుంచి ప్రజలు పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 350 మంది పాల్గొన్నట్లు తెలిపారు. అందులో భాగంగా గుండె పరీక్షల అనంతరం ఉచిత మందుల పంపిణీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇలాంటి సేవలు అందించడం తన అదృష్టంగా భావించాను అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తుంటే తనకు ఎంత సంతోషం తృప్తి కలుగుతుందని తెలిపారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుంటే వ్యాధులకు ప్రారంభంలోనే నివారించవచ్చని ప్రజలకు సూచించారు. తన అభ్యర్థనను స్వీకరించి వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులకు శ్రీ హోలిస్టిక్ యాజమాన్యానికి సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల కోసం ఇలాంటి మరెన్నో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 16 ప్రభాతవార్త ః**
రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ తెలిపారు. ఆదివారం ఆయన గుండ్లపల్లి చెంద్రాయుని చెరువును పరిశీలించారు. చెరువు తూము మరమ్మతులు, కాలువలు నిర్మాణాలపై ఆయకట్టు చైర్మన్ జి వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ పెద్దప్పల్ల,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయుడు, జనసేన నాయకుడు జి సిద్దమల్ రెడ్డిలు సాయినాథ్ కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి చెరువు అభివృద్ధి నిధుల మంజూరు కోసం జిల్లా స్థాయి అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులతో సంప్రదించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కాలా నారాయణ, బిసి నాయకుడు పెద్ద వీరభద్ర,ఈ. రెడ్డప్ప నాయుడు, ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున, పెద్దరెడ్డెప్ప, సురేంద్రరెడ్డి, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



# సోలార్ బాధితులకు న్యాయం చేస్తాం - ఆర్డీఓ

- పనులను అడ్డుకోవడం సరికాదు

**గాలివీడు, ఫిబ్రవరి 16(ప్రభాతవార్త):**

సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములుకోల్పోయిన బాధితులకు తగిన న్యాయం చేస్తామని ఆర్డీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తూముకుంట గ్రామంలో అదనంగా ఏర్పాటు చేస్తున్న 500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పనులను ఆయన తహసీల్దార్ భాగ్యలతతో కలిసి పరిశీలించి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ అదనపు ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణం పనులు జరుగుతుండగా కొందరు స్థానికులు పదేపదే అడ్డు తగలడం సరికాదన్నారు. ఆ భూములు వారి అనుభవంలో ఉన్నట్లుగా ఆధారాలు ఉంటే వారితో చర్చించి వారికి ప్రత్యామ్నాయంగా అసైన్‌మెంట్‌లో భూమిని కేటాయిస్తామన్నారు. ఇదిలా ఉండగా తూముకుంట దిగువమూల ప్రకాశ్‌నగర్ కాలనీ వాసులు తమ అనుభవంలో ఉన్న భూములను సోలార్‌కు కేటాయించడం ద్వారా 40 కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలో ఉన్న రేకుల షెడ్లపై చర్యలు తీసుకోండి: గుర్రాలమిట్ట వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్లు తొలగింపుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు తహసీల్దార్‌ను ఆదేశించారు. రేకులషెడ్లు ఆర్ అండ్‌బీలో ఉన్నాయా? లేక అనే విషయంపై చర్చించి సదరు శాఖ అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ఐ బాలాజీ, ఎస్ఐ రామకృష్ణ, వీఆర్ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.



# మహిమాన్వితుడు అఖండ మల్లేశ్వరుడు

**మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి.. ఛైర్మెన్ కాకర్ల క్రిష్ణమూర్తి**

**కురబలకోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

మహాశివరాత్రికి మండలంలోని అంగళ్ళు గ్రామం మల్లయ్యకొండలో వెలసిన శ్రీ అఖండ మల్లేశ్వరస్వామి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఆలయ ఛైర్మెన్ కాకర్ల క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాట్లను చేస్తున్నారు. ఈశాన్యంలో కాకర్లకోన, మల్లేశ్వర ప్రాజెక్టు, వాయువ్యంలో నిమ్మకాయల కోన, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీ జిడ్డుక్రిష్ణమూర్తి రుషివ్యాలీస్కూల్, నైరుతిలో ఊటుకోన, ఆగ్నేయంలో అక్కగార్లకోన వంటి వివేషాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఆలయ విశిష్టతగా చాటి చెప్పుతోంది. ప్రతిఏట జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను ఏటేటా రెట్టింపు చేస్తూ ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహయ సహకారాలు అందిస్తున్నారు. మల్లయ్యకొండలో ఇప్పటికే కమ్యూనిటి హాలు, వాటర్‌ట్యాంకు, ఆలయం ఎదుట రంగనాథ మండపం, అఖండ మల్లేశ్వరుని విగ్రహలను ఏర్పాటు చేశారు. ఆలయాన్ని రంగులతో సుందరంగా దీర్చి దిద్దారు. నూతన విద్యుత్ దీపాలంకరణ చేశారు. భక్తుల కోసం మంచినీరు, చలవ పందిళ్ళను ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, హరికథాకాలక్షేపాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఛైర్మెన్ తెలిపారు. శివరాత్రికి అంగళ్ల నుంచి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసి బస్సులను నడపునున్నట్లు తెలిపారు. ఆలయం వద్ద గోపూజతో ప్రారంభమై గంగా, గణపతి, రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదే రోజు రాత్రి భక్తుల జాగరణ కోసం హరికథా, మౌనిక భరతనాట్యం, దేవరెద్దులు, కోలాటాలు, పిళ్ళనగ్రోవిలతో అలరింపచేయనున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. బ్రహ్మాముహూర్తం నందు దీపస్థంభంపై భారీ కర్పూర హారతి, ప్రత్యేక తీర్థప్రసాదాలు నిర్వహిస్తామన్నారు. ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఆలయం వద్ద రూపుదిద్దుకొన్న రంగనాథమండపం

# స్మశానస్థలం ఆక్రమించారని గ్రామస్థుల ఆందోళన

: స్మశాన స్థలంలో సీపీఐ నాయకుల గుడిసెలు :గ్రామస్థులు, వామపక్షాల మధ్య ఘర్షణ

: పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వామపక్షాలు

:అడ్డుకున్న పోలీసులు - రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆక్రమణలని గ్రామస్థుల ఆవేదన





**బద్వేలు, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):**

మున్సిపాలిటీ పరిధిలోని భాకరా పేట గ్రామం వద్ద స్మశాన స్థలం ఆక్రమించారని గ్రామస్థులు, వామపక్షాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గత కొద్ది నెలలుగా భాకరాపేట చెరువులో వామపక్షాల వారు ఆక్రమించడంతో ఆదివారం భాకరాపేట గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన వృద్ధురాలిని ఖననం చేసేందుకు స్మశాన వాటికకు మృతదేహాన్ని తీసుకువస్తుండగా వామపక్షాలు అడ్డుకున్నాయి. ఇక్కడ ఖననం చేసేందుకు కుదరదని రూములు నిర్మించుకుంటున్నామని వారు చెప్పడంతో ఆగ్రహించిన గ్రామస్థులు మా చెరువుకు సంబంధించిన స్మశాన స్థలాన్ని ఎలా ఆక్రమిస్తారని, ఇక్కడ ఖననం చేయవద్దనేందుకు మీరెవరని మండిపడ్డారు. దీంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. దీంతో ఒకరికపై ఒకరు రాళ్లు రువ్వకుని ఘర్షణకు దిగారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే వదిలేసి గ్రామస్తులంతా బద్వేలు, కడప రహదారిపైన ఆందోళన చేపట్టి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ అదికారులు హుటాహుటీన అక్కడకు చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వామపక్షాలు తగ్గకుండా మా స్థలం అని వాదనకు దిగారు. రెవెన్యూ అధికారులు ఇక్కడున్న స్థలాలు ఖాళీ చేయక తప్పదని, గ్రామస్థులకు సంబంధించిన స్మశానం చెరువు స్థలమని చెప్పినప్పటికీ వినకుండా వాధించారు. పోలీసులు కూడా కొద్దిసేపు జరుగుతున్న విషయంపై ఎంత చెప్పినా వినకపోవడంతో ఇరువురు మధ్య మాటామాటా పెరిగే పరిస్థితి ఏర్పడింది. గ్రామస్థులంతా ఒకటి కావడంతో వామపక్షాలు, అక్కడ ఆక్రమించుకున్న ప్రజలు కలిసి ఘర్షణకు దిగారు. అనంతరం పోలీసులు సర్దిచెప్పి మృతదేహాన్ని అక్కడే ఖననం చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇంతలోనే కొందరు వామపక్ష నాయకులు పోలీసులు, ప్రజలపై పెట్రోలు చల్లి హంగామా చేశారు. పోలీసులు వెంటనే ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని పెట్రోలు బాటిల్ తీసేసి నీళ్లు చల్లడంతో సర్దుమణిగింది. అయినప్పటికీ గ్రామస్తులు, వామపక్ష నాయకులు వెనక్కు తగ్గకుండా అక్కడే ఉండడంతో ఇది పెద్ద ఘర్షణకు దిగుతుందని భావించిన పోలీసులు అందరికీ సర్దిచెప్పే ప్రయత్నం చేపట్టారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలనే ఈ రోజు మా చెరువు , స్మశానం ఆక్రమించారని ఇప్పటికైనా చర్యలు చేపట్టకపోతే మాకు స్మశానమే ఉండదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## 19న బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

**దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

ఈనెల 18వ తేదిన మండలాకిని బీసీ కార్పొరేషన్ కేటాయించిన రాయితీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. 19వ తేదిన ఉదయం చిన్న సింగనపల్లె, ఇడమడక, దాసరి పల్లె, గొల్లపల్లె, కానగూడూరు, నీలాపురం, నేలటూరు గ్రామాలకు అలాగే మధ్యాహ్నం దువ్వూరు గుడిపాడు, చింతకుంట గ్రామాల ధరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ధరఖాస్తు ఫారం, ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు. అలాగే బ్యాంక్ ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయా పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.

## నిర్మలగిరి కాలనీలో రహదారిపై అక్రమ కట్టడాలు

**సిద్ధవటం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి రెవెన్యూ గ్రామం బొగ్గిడివారిపల్లె గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 870/3 నిర్మలగిరి కాలనీలో పంచాయతీ రస్తా రహదారికి అడ్డంగా అక్రమ కట్టడాలు నిర్మించి రహదారి పూర్తిగా అన్యాక్రాంతం చేశారు. కడప-చెన్నై జాతీయ రహదారి బొగ్గిడివారిపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని నిర్మలగిరి కాలనీ సర్వేనెంబర్ 870/3 నందు 2006లో రెవెన్యూ లే అవుట్‌లో పబ్లిక్ రస్తాగా గుర్తించారు. ఆ ప్రాంతంలో నివాసం ఉన్న 60 కుటుంబాల వాసులకు పంట పొలాలకు వెళ్లే రైతులు ఇదే రహదారికి వెళ్తూ ఉంటారు. కొంత మంది రహదారికి అడ్డంగా రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలు నిర్మించారు. నడిచేందుకు దారి లేకుండా రహదారిని అన్యాక్రాంతం చేశారని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అదికారులు పరిశీలించి రహదారికి అడ్డంగా ఉన్న కట్టడాలు తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలతను వివరణ కోరగా రహదారికి అడ్డంగా అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే రికార్డులు పరిశీలించి కట్టడాలు పూర్తిగా తొలగిస్తామని పేర్కొన్నారు.



## సొసైటీ నియామక పత్రం అందజేత

**సిద్ధవటం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



సిద్ధవటం మండలంలోని మాధవరం-1 ఎస్‌కేఆర్ నగర్ గ్రామంలో చేనేత కార్మికులు సొసైటీగా 56 మంది సభ్యులు ఏర్పాటు చేసుకొని చేనేత జౌళిశాఖ అధికారి ఏడీ పిచ్చేశ్వరరావుకు నవంబరు మాసంలో దరఖాస్తు చేసుకోగా అధికారులు కమిటీ సభ్యుల వివరాలు సేకరించి సొసైటీ నియామక పత్రం సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చీఫ్ ప్రమోటర్ జింకా శ్రీనివాసులు ఆదివారం మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఇటువంటి అవకాశం ఎప్పుడూ రాలేదని చేనేతల కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి కూటమి ప్రభఉత్వంలో సొసైటీ ఏర్పాటుకు నియామక పత్రం అందించారని శ్రీ భద్రావతి భావనారాయణ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటీవ్ సొసైటీగా 56 మంది కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేసుకొని ఇతర పట్టణాలలో సొసైటీ ద్వారా చేనేత కార్మికులు నేసిన చీరలను అమ్మకాలకు స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి వీలు కలుగుతుందని దీనివల్ల కార్మికులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఉక్కడాల శివ, జొన్నాదుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

**కాశినాయన, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):**

మండలంలోని నరసాపురం మండల పరిషత్ సమావేశపు హాలు నందు సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలమ్మఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం, రెవెన్యూ, విద్యుత్, పశుసంవర్ధక తదితర శాఖల పనితీరుపై గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవచూపేలా నిర్వహించే కార్యక్రమానికి సంబంధిత శాఖాధికారులు హాజరు కావాలన్నారు.

## 5మంది జూదరులు అరెస్ట్

**దువ్వూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామ పొలాల్లో ఆదివారం జూదం ఆడుతున్న 5మందిని అదుపులోకి తీసుకోని నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందిచే దాడలు నిర్వహించామన్నారు. వివిధ గ్రామాలకు చెందిన 5మంది గ్రామ సమీపంలో జూదం ఆడుతుండగా వారి వద్ద నుంచి 13300నగదు, ఆట సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. వీరిని మైదుకూరు కోర్టుకు హాజరుపరుస్తామని ఎస్ఐ తెలిపారు.

### ఇందిరానగర్ నుండి

# స్కూలును తరలించవద్దు



నిరసన చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 16ప్రభాతవార్త:**

ఇందిరానగర్ లో ఉన్నటువంటి మూడు నాలుగు ఐదు తరగతులను కొత్రపాటి పల్లె స్కూల్లో విలీనం చేయడం సమంజసం కాదని ఉట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరానగర్ స్కూల్ నందు గ్రామస్తులు అందరితో కలిసి ఈ స్కూలు తరలించవద్దని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందిరా నగర్ స్కూల్ లకు రామచంద్రాపురం నుండి, రాజీవ్ కాలనీ నుండి విద్యార్థినీ విద్యార్థులు వచ్చి చదువుకుంటుంటారు. ప్రతిరోజు తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్ వద్దకు వచ్చి స్కూల్లో చేర్చి వెళుతుంటారు. ఇందిరానగర్ నుండి విద్యార్థులను కొత్రపాటి పల్లె స్కూల్ వద్దకు వెళ్లి తల్లిదండ్రులు ప్రతిరోజు స్కూల్లో విద్యార్థులను చేర్చి వచ్చే పరిస్థితి ఉండదు. ప్రతిరోజు రెండు కిలోమీటర్ల దూరం విద్యార్థులు ఒంటరిగా వెళ్లాలంటే దారి యందు అనేక ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది. జీవో నెంబర్ 117 ప్రకారం గ్రామస్తులు అనుమతి లేకుండా స్కూలును మార్చడం వీలుపడదని స్పష్టంగా నిబంధనలు తెలుపుతున్నవి. కావున ఎట్టి పరిస్థితులలోను ఇందిరానగర్ స్కూల్ ను కొత్రపాటి పల్లె స్కూలులో విలీనం చేయుటను గ్రామస్తులందరూ ముక్తకంఠంగా వ్యతిరేకిస్తున్నారు. మా స్కూలు మా గ్రామంలోనే ఉండాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కావున జిల్లా ఉన్నతాధికారులు ఇందిరానగర్ గ్రామస్తుల కోరికను మన్నించి ఇందిరానగర్ స్కూల్ ను ఇందిరానగర్ లోనే ఉంచాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా కడప జిల్లా కార్యదర్శి దంటిక పీరయ్య, విద్యా కమిటీ చైర్మన్ పెంచలయ్య, ఇందిరానగర్ గ్రామ ప్రజలు, విద్యార్థులు, తెలుగుదేశం నాయకుడు పీ రయ్య, అంతోని, జైపాల్, భాస్కర్, హజరత్, సుధాకర్ పాల్గొన్నారు.

## కడపలో చత్రపతి శివాజీ శోభాయాత్ర..



**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

దోపిడీదారులు దురక్రమాదారులను ఎదిరించి వీరోచితంగా పోరాడి, విదేశీ మూకలను పీల్చమనిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప దేశభక్తుడిని కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, శివాజీ మరాఠా సేవా సంఘం నాయకులు ఎ.వెంకటేశ్వర్ లు లు కీర్తించారు. దేశానికి విశేష సేవలు అందించిన ఛత్రపతి శివాజీ చూపిన బాటలో పయనిస్తూ ఆ మహనీయుడిని స్మరించుకుంటూ పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఛత్రపతి శివాజీ మరాఠా సేవా సంఘ్ -ఛత్రపతి శివాజీ ఐక్య వేదిక నాయకుల ఆధ్వర్యంలో శివాజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కడప లో శోభయాత్రను నిర్వహించారు. అంబా భవాని దేవస్థానం వద్ద శోభాయాత్రను ప్రారంభించి వారు మాట్లాడారు. తన 16వ యేటనే కత్తిపట్టి పోరాట వీరుడిగా ఎన్నో విజయాలను నమోదు చేసుకున్న చక్రవర్తిగా శ్రీ చత్రపతిశివాజీ గుర్తింపు పొందారన్నారు. ముఖ్యంగా హిందూ జాతి సంరక్షించాలని, దేశంలో హిందూ సామ్రాజ్యాన్ని పునరుద్ధరింపబడాలని, హిందూ దేశంగా నిలబెట్టాలని ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంతరం శోభాయాత్ర నగరంలోని ప్రధాన కూడళ్ల మీదుగా కోలాటాలు, విన్యాసాలతో కొనసాగుతూ అంబా భవాని గుడివద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, ఛత్రపతి శివాజీ మరాఠా సేవా సంఘ్ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, నగరవాసులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

పులివెందుల లోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పట్టణానికి చెందినా కోలా ప్రసాద్ సహకారంతో కదిరికి చెందినా మాస్టర్ డాక్టర్ మనోహర్, మనూస్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేవాది దేవ గణపతి దేవ అంటూ సాగే ఈ పాటతో మొదలై కొండలలో నెలకొన్న కోనేటి రాయడు వాడు,గోదారి గట్టు మీద రామ సిలకవే, ఖిబుట్టబొమ్మ బుట్టబొమ్మఖిఓ పిల్లగా యంకటేషు తార్‌మార్ తక్కర్ మార్ తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమ ఏర్పాట్లను శిల్పారామం ఏవో సుధాకర్ పర్యవేక్షించారు.

## పరిపాలనాధ్యక్షుడు శ్రీ కృష్ణదేవరాయలు

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



ఆదివారం కడపలో కృష్ణ సర్కిల్లో శ్రీ కృష్ణదేవరాయల కాంస్య విగ్రహం వద్ద వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట కృష్ణ సంయుక్తంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కడప నగరం కే.సురేష్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ చరిత్రలో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తి శాలిని, రాజనీతిజ్ఞుడు, సాహితీ సమారంగణ సార్వభౌముడన్నారు. చెరువులు, కుంటలను, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించారని తెలిపారు. దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహానుభావుడని అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చిన శాశ్వత స్థానం సంపాదించారన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మలకుంట శివశంకర్, అమరప్ప, రాము, యానాదయ, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఐస్క్రీమ్ రవి, మల్లికార్జున కిరణ్, శ్రీరంజన్ రెడ్డి, రామచంద్రయ్య, రామ్ లక్ష్మణ్ రెడ్డి,లక్ష్మయ్య, రెడ్డి ప్రసాద్, బాలకొండయ్య, దేవిరెడ్డి ఆదిత్య, సుదర్శన్, భాస్కర్, రామ్మోహన్ రెడ్డి, వెంకట్ సుబ్బయ్య, జయచంద్రారెడ్డి, అమరేశ్వర్ రెడ్డి,రమేష్, అర్జున్, విజయ్ గౌడ్, మురళి, శ్రీరాములు, బన, ఎల్లారెడ్డి,గురు ప్రసాద్, ఆమంచి రాజేష్,మహిళా నాయకురాలు టి పి సుబ్బమ్మ పత్తి రాజేశ్వరి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగు భూమాతకు రక్ష



**సుండుపల్లి, పిబ్రవరి16, ప్రభాతవార్త:**

మండలంలో మడితాడు యూనిట్‌లోని మడితాడు గ్రామ సమాఖ్య సంఘం 4 సమావేశం జరిగింది. ఇందులో సిసి రమణ మాట్లాడుతూ ప్రతి మహిళా సభ్యులారు పొదుపు సక్రమంగా చెల్లించి తాము తీసుకొన్నా అప్పులను చెల్లించి గ్రామ సమాఖ్య సంఘం అభివృద్ధికీ సహకరించాలని వివరించారు. అనంతరం యూనిట్ ఇంచార్జి మరియు బయో రిసోర్స్ సెంటర్ ఓనర్ ఎస్. వెంకటయ్య మాట్లాడుతూ నవ ధాన్యలు ప్రధాన పంటకు ముందే వేయడం వలన కలుపు రాదని భూమిలో సూక్ష్మ జీవులు పెరుగతాయని ఇరవై నుండి ముప్పై రకాలు దాన్యాలు వేయడం వలన భూమిలో నత్రజని, భాస్వరం, పోటాష్ శాతం పెరుగుతుందని అలాగేనేల కోతకు గురి కాకుండా నివారించవచ్చునని వాన పాములు అభివృద్ధి చెంది భూమి గుల్లబారుతుందని కావున ప్రతి రైతు తమ పొలంలో వరి, వేరుశెనగ, మామిడి వంటి ప్రధాన పంటలుకు ముందు పి యం డి ఎస్ విధానంలో విత్తనాలు వేసుకొని రసాయనిక పురుగు మందులు లేని పంటలు పండించి తమ ఆరోగ్యం కాపాడు కోవాలని వివరించారు. ఇందులో గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షులు, కార్యదర్శి,యా నిమీటర్. నాగమునెమ్మ, ఐసిఆర్‌పి. నాగలక్ష్మి, మహిళసభ్యులు పాల్గొన్నారు

# డిజిటల్ ఎవిడెన్స్ వర్క్ షాప్



ధ్రువీకరణ పత్రం అనుకుంటున్న దృశ్యం

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఆధ్వర్యంలో శనివారం డిజిటల్ సాక్ష్యాల వ్యవహారంలో ప్రాసిక్యూటర్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కారాలు అంశంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాసిక్యూటర్లు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని తమ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించుకున్నారు. అన్నమయ్య జిల్లా,పీలేరు నుండి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శారద ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని, అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ బైరా రామకోటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ, ఖిడిజిటల్ ఎవిడెన్స్ (సాంకేతిక సాక్ష్యాలు) పై జరిగిన ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. నేటి ఆధునిక కాలంలో నేర పరిశోధనలో డిజిటల్ సాక్ష్యాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, న్యాయస్థానాల్లో వీటిని సమర్థవంతంగా వినియోగించడమే ప్రధాన సవాలుగా మారిందని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో నిపుణులు, పోలీస్ అధికారులు సైబర్ నేరాలు, డిజిటల్ ఫోరెన్సిక్, ఎలక్ట్రానిక్ సాక్ష్యాల ప్రాముఖ్యత గురించి ప్రాసిక్యూటర్లకు అవగాహన కలిగిందని అన్నారు. ముఖ్యంగా, సీసీ కెమెరా ఫుటేజ్, కాల్ రికార్డ్స్, సోషల్ మీడియా డేటా, ఎన్ఎఫ్‌టీ, బ్లాక్‌చైన్ ఆధారిత సాక్ష్యాలు వంటి సాంకేతిక ఆధారాలను న్యాయపరంగా ప్రామాణికంగా ఎలా వినియోగించుకోవాలో వివరించారని తెలిపారు.

## తెట్టు పాలేటమ్మకు బోనాలు సమర్పణ

**కురబలకోట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలం తెట్టు గ్రామం మంద్యంవారిపల్లి భక్తాదులు నూతనముగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి శ్రీ రేణుక ఎల్లమ్మవార్ల మహ ఆలయ శిఖర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భముగా మొదటిగా శ్రీ పాలేటి గంగమ్మ తల్లికి భక్తితో ఆదివారం గ్రామస్తులందరూ బోనాలు సమర్పించి కోళ్లు కోసి మరియు పొట్టేలు కొట్టి వారి భక్తిని చాటుకున్నారు. ఈనెల 19, 20 మరియు 21 తేదీలలో జరుగు ఈ ప్రతిష్టా కార్యక్రమం నందు పాల్గొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ గారి కృపా కటాక్షాలు పొందాలని పూజారి అంజి తెలియజేశారు.

## బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం దృశ్యం

**పీలేరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థులకు ప్రామాణిక పరీక్షలు నిర్వహించి బెల్టులను ప్రధానం చేసినట్లు కరాటే మాస్టర్ ఇనాముల్ హక్ తెలిపారు. ఆదివారం యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మదనపల్లి ప్రధాన శాఖలో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టుకు పీలేరు, పుంగనూరు, మదనపల్లి ప్రాంతాలకు చెందిన 20 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారికి సంస్థ వ్యవస్థాపకులు సతీష్ యోధ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారన్నారు. ఇందులో పీలేరు యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు గీతశ్రీ పర్పుల్ కలర్ బెల్టు, షావన్, వెనూహ్య, సుజల, అర్ష్ అలీ, పార్థవ్ ఎల్లోబెల్ట్ లు, వికాస్ బ్రౌన్ కలర్ బెల్ట్ సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటేలో ఒక్కొక్క బెల్ట్ ఒక్కొక్క స్థాయిని తెలుపుతుందని, బెల్ట్ స్థాయి పెరిగే కొద్దీ శిక్షణ కఠినంగా ఉంటుందని కరాటే మాస్టర్ ఇనాముల్ హక్ పేర్కొన్నారు.

## కృష్ణదేవరాయల జయంతి

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):**

పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి కేఆర్ మరియు బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కృష్ణదేవరాయల 554వ జయంతి వేడుకలలో భాగంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కృష్ణదేవరాయల కాలంలో రాయలసీమ రతనాల సీమగా పేరొందిందని,అష్టదిగ్గజ కవులను తన ఆస్థానంలో ఏర్పాటు చేసుకుని సాహితీ సమరాంగణ భౌమునిగా పేరుగాంచారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆయన గొప్పదనం ఏ పాటిదో ఇన్ని వందల సంవత్సరాలు దాటినా నేటికి రాయల ఆధ్వర్యంలో కట్టించిన కోటలు మనకు చెప్పకనే చెబుతాయన్నారు. అనంతరం కృష్ణ దేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 22న సర్వసభ్య సమావేశం

**సిద్ధవటం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 22వ తేదీ జరుగుతుందని ఎంపీడీవవో ఫణిరాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో, మండల అధ్యక్షురాలు అధ్యక్షతన జరుగుతుందన్నారు. కావునా మండల సర్వసభ్య సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పని సరిగా హాజరుకావాలన్నారు.